ప్రజలకు అన్ని వసతులు కల్పించాలి

- జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి
- కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

వాసాలమర్రిలో ప్రజా పాలన దరఖాస్తులను పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి

తుర్కపల్లి, జనవరి 4 : గ్రామాల్లో ప్రజా పాలన దరఖాస్తులు ఇచ్చేందుకు వస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పించాలని జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వాసాలమర్రి, కొండాపురం, గోపాలపురం, నాగాయపల్లిలో జరిగిన గ్రామ సభల్లో ఆయన పాల్గొని దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జినుకల శ్యామ్‌సుందర్, సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, తాసీల్దార్ దేశ్యా, ఎంపీడీఓ ఉమాదేవి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పారుపల్లి, కోరటికల్‌లో జరిగిన ప్రజా పాలన గ్రామ సభల్లో దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ యాదగిరి, ఎంపీపీ తండా మంగమ్మ, ఎంపీడీఓ నిరంజన్‌వళి, ఎంపీఓ పద్మావతి, సర్పంచులు లగ్గాని రమేశ్‌గౌడ్, సత్తయ్యగౌడ్, ఎంపీటీసీ బండ హంసమ్మ, ఆర్ఐ యాదగిరి పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని తుర్కలశాపూరం, పెద్దపడిశాలలో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, తాసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ శ్రీనివాసులు, సర్పంచులు మల్లేశ్, జక్కుల భిక్షమయ్య, ఎంపీటీసీ కొర్న నరేశ్, మండల పంచాయతీ అధికారి పైళ్ల జనార్దన్‌రెడ్డి, ఏఓ లావణ్య, ఐబీ ఏఈ పరమేశ్వర్, పీఆర్ ఏఈ దామోదర్, ఆర్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని బేగంపేట, సింగారం, కుర్రారం గ్రామాల్లో గురువారం అభయహస్తం గ్రామ సభలు జరిగాయి. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పద్మావతి, ఎంపీఓ దినకర్, తాసీల్దార్ దామోదర్, సర్పంచులు పంబ కరుణాకర్, కర్ల కరుణాకర్‌రెడ్డి, జూకంటి మమత, ఎంపీటీసీలు రాపోలు కవితాతి రుపతిరెడ్డి, పారుపల్లి సుమలత, ల్యాగల శ్రీలత పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : మండలంలోని పటేల్‌గూడెంలో ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ సలీమ్, సర్పంచ్ పులుగం పద్మయాదిరెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : పారుపల్లిలో మాట్లాడుతున్న డీఎల్‌పీఓ యాదగిరి

గుండాల : పెద్దపడిశాలలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాసులు

వైన్స్‌లో చోరీకి పాల్పడిన నిందితుల రిమాండ్

రాజాపేట, జనవరి 4 : మండలంలోని పొట్టిమర్రి చౌరస్తాలో వద్ద వైన్స్‌లో చోరీకి పాల్పడిన నిందితులను పోలీసులు గురువారం పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. యాదగిరిగుట్టలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏసీపీ శివరాంరెడ్డి, సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ సుధాకర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. మండలంలోని పాముకుంట చౌరస్తా వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా యాదగిరిగుట్ట నుంచి బైక్‌పై అనుమానాస్పందంగా వస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించారు. వారి వద్ద నుంచి రూ.4.45 లక్షలు, 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కామారెడ్డికి చెందిన పిన్నోజు రవి, ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లాకు చెందిన హరీశ్‌గా గుర్తించి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలి

- ఎంపీటీసీ కరుణాకర్

దత్తాయపల్లిలో మట్టిని తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్న నాయకులు

తుర్కపల్లి, జనవరి 4 : మండలంలోని వీరారెడ్డిపల్లి, కొనాపురం, ఇబ్రహీంపూర్, దత్తాయపల్లి, వేల్పుపల్లి గ్రామాల్లో మట్టి మాఫియాపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేశ్‌యాదవ్ అన్నారు. అక్రమంగా ఓవర్‌లోడ్‌తో మట్టిని తరలిస్తున్న టిప్పర్ వాహనాలను గురువారం గ్రామస్తులతో కలిసి దత్తాయపల్లి గ్రామపంచాయతీ వద్ద అడ్డుకుని పోలీసులకు అప్పగించారు. భారీ స్థాయిలో అక్రమ మట్టి తరలింపుతో గ్రామం మధ్య నుంచి ఉన్న రోడ్డు మొత్తం పూర్తిగా ధ్వంసం అయిందన్నారు. అలాగే రోడ్డు వెంట ఉన్న మంచినీళ్ల పైప్‌లైన్లు పూర్తిగా ధ్వంసమై తాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొప్ప సిద్ధారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

రాజాపేట, జనవరి 4 : మండలంలోని జాల సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి రూపొందిన న్యూ ఇయర్ క్యాలెండర్‌ను గురువారం గ్రామస్తులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కారోబార్ కొల్లూరి నర్సింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి

ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలు

ఆలేరు రూరల్, జనవరి 4 : అయోధ్య రాముడి అక్షింతలను గురువారం మండలంలోని కొలనుపాకలో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బోగ శ్రీనివాస్, అంకిరెడ్డి శ్రీను, మొలుగు రాజు, మాసాపేట రాజు పాల్గొన్నారు.

అక్షింతలను ఊరేగిసున్న భక్తులు

12 నుంచి జిల్లాస్థాయి గ్రామీణ క్రీడా పోటీలు

క్రీడా పోటీల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

తుర్కపల్లి, జనవరి 4 : సంక్రాంతిని పురస్కరించుకుని యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో ఈనెల 12 నుంచి 14 వరకు భువనగిరి పట్టణంలో జిల్లా స్థాయి గ్రామీణ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు యువజన సంఘాల సమితి సభ్యులు షేక్‌అమిత్‌పాషా, బెల్లి చంద్రశేఖర్‌యాదవ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద క్రీడా పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిట్టా బాలకృష్ణారెడ్డి, రాధమ్మ ఫౌండేషన్ సహకారంతో జిల్లా స్థాయి గ్రామీణ క్రీడల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దత్తాయపల్లి ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, నాయకులు వినోద్, వంకరి ప్రసాద్, రమేశ్, భానుప్రసాద్, వెంకటేశ్, ప్రవీణ్ యాదవ్, క్రాంతి పాల్గొన్నారు.

బీబీనగర్, జనవరి 4 : జాతీయ యువజన ఉత్సవాల్లో భాగంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిట్టా రాధమ్మ ఫౌండేషన్ సహకారంతో ఈ నెల 12, 13, 14 వ తేదీల్లో భువనగిరిలో నిర్వహించే జిల్లా స్థాయి గ్రామీణ క్రీడలు, సంక్రాంతి సంబురాల గురువారం ఆవిష్కరించారు పోస్టర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చింతల లక్ష్మీనారాయణ నాయకులు సోమవారం శంకర్, కడెం సాయిలు, జాన మల్లేశ్, మద్దురి జంగయ్య, బత్తుల భానుచందర్ పాల్గొన్నారు.

బీబీనగర్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ సమావేశం వాయిదా

యాదగిరిగుట్ట, జనవరి 4 : యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం నిర్వహించే బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ సమావేశం వాయిదా వేస్తున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి తేదీని త్వరలో ఖరారు చేస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు గమనించాలని కోరారు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

గుట్టలో ఉచిత వైద్య శిబిరం

యాదగిరిగుట్ట, జనవరి 4 : సిద్ధిపేట జిల్లా వంటిమామిడి గ్రామానికి చెందిన ఆర్‌వీఎం చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మాజీ ఎంపీటీసీ సాదునేని మధుకర్ ఆధ్వర్యంలో గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని పాతగుట్టలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ మంచినీళ్ల లక్ష్మణ్, వైద్యులు రవళి, అపూర్వ, జాస్మిన్, 8వ వార్డు కౌన్సిలర్ ముక్కర్ల మల్లేశ్‌యాదవ్, మాజీ సర్పంచ్ గుండ్లపల్లి భరత్‌గౌడ్, నాయకులు కైరంకొండ వినోద్, గడ్డమీది సాయిలు, మాటూరి నవీన్, గడ్డమీది నర్సింహ, కాటంరాజు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి ఎస్ఐ సైదాబాబు సస్పెన్షన్

నార్కట్‌పల్లి, జనవరి 4 : పలు అక్రమాలకు పాల్పడినట్లు రుజువు కావడంతో నార్కట్‌పల్లి ఎస్ఐ సైదాబాబుపై సస్పెన్షన్ వేటు పడింది. సైదాబాబును సస్పెండ్ చేస్తూ ఐజీ తరుణ్‌జోష్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. నాలుగు రోజుల క్రితం వీఆర్‌కు అటాచ్ చేస్తున్నట్లు ఎస్పీ అపూర్వారావు వెల్లడించారు. పేకాట ఆడుతున్న వారికి, ఇసుక అక్రమ రవాణాదారులకు సపోర్ట్ చేస్తూ లబ్ధి పొందినట్లు ఆధారాలు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. గతంలో చిట్యాల, మర్రిగూడ మండలాల్లో పని చేసే క్రమంలో పేకాటగాళ్లకు చేదోడుగా ఉంటూ అక్రమాలకు పాల్పడినట్లు ఐజీ విచారణలో రుజువులు వెలువడ్డాయి. గతంలో మిర్యాలగూడలో పనిచేస్తూ సస్పెండ్ అయినట్లు విచారణలో తేలింది.

నార్కట్‌పల్లి ఎస్ఐ సైదాబాబు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

వధువు కావలెను
అమ్మాయి కావలెను. 1వ కోమట్ల అబ్బాయి 35Y. M.Sc., M.Ed. జూ||, డిగ్రి కాలేజీ ప్రైవేట్ లెక్చరర్, 20 వేలు, ఆస్థి 30 లక్షలు, నల్లగొండ. 9121325068.
NLG-

FLAT FOR SALE
★ HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయువప్పు, పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూరి: 9182777638